విశాలాంధ్ర కృష్ణా జిల్లా

వర్షాలు, వరదలపై అప్రమత్తం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారీ వర్షాలు, వరదల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన గన్నవరంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి రెవెన్యూ డివిజన్ల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భారీ వర్షాలు, వరదల పట్ల తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉందని, వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలు, లంక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లపై పడిపోయిన చెట్లను వెంటనే తొలగించే విధంగా అవసరమైన రంపాలు, ఇతర సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బలహీనంగా ఉన్న కాలువలు, చెరువు కట్టలను నిరంతర పర్యవేక్షణ చేసి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వం సబ్సిడీ పై పామాయిల్ మొక్కలు

విశాలాంధ్ర-గన్నవరం : నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా, పామ్ ఆయిల్ ప్లాంటేషన్ డెవలప్మెంట్, అవగాహన కార్యక్రమాన్ని, గన్నవరం ఎంపీడీవో కార్యాలయం. శుక్రవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొని, పామాయిల్ రైతులకు, ఆయిల్ ఫామ్ కంపెనీల ప్రతినిధులకు, ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్, గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, ఏహోలు ,హెచ్ ఓ లు, పతాంజలి ఆయిల్ ఫామ్ అధికారులు, ఫీల్డ్ ఆఫీసర్స్, పామ్ ఆయిల్ రైతులు బాలాజీఆయిల్ ఫామ్ ప్లాంటేషన్, పామాయిల్ పెంపకం రైతులకు చాలా లాభదాయకమైన పంట.అన్నారు.జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ద్వారా, నూనె ఉత్పత్తులు పెంచి రైతులకు లాభం చేకూర్చే విధంగా ప్రోత్సహిస్తుంది అన్నారు. పామ్ ఆయిల్ పెంపకానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్ఎంఈఓ -ఓపి పథకం ద్వారా 11 వేల కోట్ల రూపాయలను కేటాయించి తద్వారా నూనె ధరల్లో హెచ్చుతగ్గుల నిధి ద్వారా రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరుగుతుంది.పామాయిల్ పెంపకం లో మొదటి నాలుగు సంవత్సరాలు వరకు మొక్క పెరుగుదల ఉంటుంది.పామాయిల్ ప్లాంట్ నుండి నాలుగు సంవత్సరాలనుండి 40 సంవత్సరాలు వరకు దిగుబడి వస్తుంది.పామాయిల్ మొక్క కొనుగోలుకు, సాగు బడికి, డ్రిప్ ఇరిగేషన్ కు, ప్రభుత్వం నుండి రైతులకు సబ్సిడీ ఉంటుంది.ప్రభుత్వం ప్రవేట్ కంపెనీలతో మాట్లాడి రైతులకు నష్టం కలగకుండా, ధరలను నిర్ణయిస్తుంది.పామ్ ఆయిల్ ప్రతినిధులు, గ్రామాలలో రైతులకు పామాయిల్ సాగు గురించి అవగాహన కల్పించి ప్రోత్సహించాలి. పామాయిల్ రైతులకు 100% సబ్సిడీ, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40% సబ్సిడీ అందించడం జరుగుతుంది.ఆయిల్ పామ్ ప్లాంటేషన్ అవగాహన సదస్సు జూలై 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుంది గ్రామాలలో పామ్ ఆయిల్ సాగు గురించి రైతులకు అవగాహన కల్పించనున్నాం. ప్రతినెల ఆయిల్ దిగుబడి ఎంత ఉంటుందని అంచనావేసి ధరను నిర్ణయిస్తారు.పామ్ ఆయిల్ సాగు చేసే ప్రతి రైతుకు కంపెనీ నుంచి ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో యం ఆర్ ఓ పవన్ కుమార్,యం డి ఓ సత్య కుమార్,వివిదశాఖ అధికారులు పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాలు నమోదు చేసుకోవాలి : డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర -కూచిపూడి : జిల్లాలో "లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టం" ను పటిష్టంగా అమలు చేస్తున్నామని కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాబాయిపేర్కొన్నారు. ఆమె పెదపూడి (మొవ్వ రోడ్డు) లోన శ్రీదేవి నర్సింగ్ హెూమ్ లోని స్కానింగ్ కేంద్రంనురెన్యువల్ చేసే చేసేందుకు శుక్రవారం స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయవలసినదిగా పేర్కొన్నారు.లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించితే వారిపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకొంటామని వెల్లడించారు. అవసరమైతే ఐ.ఎం.ఏ గుర్తింపును కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. గర్భవతులు మరియు వారి సంబంధీకులు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకుని ఆడపిల్లా?,మగ పిల్లాడా? అనితెలుసుకోరాదని హితవు పలికారు. లింగ నిర్ధారణ చేయుచున్న వారి సమాచారం తెలిపినచో వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి ఆయా కేంద్రాలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొంటామని వెల్లడించారు . రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఉన్న వైద్యశాలలు , నర్సింగ్ హెూమ్స్ , పాలి క్లినిక్స్ , డెంటల్ క్లినిక్స్ , లాబోరేటరీలు , ఫిజియోథెరపీ క్లినిక్స్ , తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ వైద్య మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2002 పరిధిలో నమోదు చేసుకోవాలని సూచించారు . పై తెలిపిన సంస్థల వారందరూ తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ . ఏపీ. జి ఓ వి .ఇన్ లో ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని పేర్కొంటూ ఆ విధంగా నమోదు చేయకుండా ఏర్పాటు చేసినసంస్థలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు బి. రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుడు యర్రంశెట్టి మృతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక ఓగీసుపేటకు చెందిన మున్సిపల్ కార్మికుడు యర్రంశెట్టి గంగాధర్‌రావు శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. యర్రంశెట్టి గంగాధర్‌రావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిదని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన కృషి చేశారని సీపీఐ నాయకులు అన్నారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, దేవభక్తుని నిర్మల, ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్, వి నరేంద్ర వై శ్రీమన్నారాయణ ఇతర కార్మికులు గంగాధర్‌రావు మృతదేహానికి నివాళు లర్పించి, కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-పెడన : విద్యుత్తు గృహ నిర్మాణ శాఖలపై ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన పట్టణం తోటమూలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా పావని వార్డు ఇన్చార్జ్ పరసా జితేంద్ర, కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల ప్రసాద్ , సేనాపతి అజయ్ కుమార్, పెడన మున్సిపల్ కమిషనర్ బైగాని. వెంకటరామయ్య,విద్యుత్ ఏడి మాణిక్యాలరావు, డి.ఈ భాస్కరరావు, ఏ ఈ కింజరాపు జయరాం, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది, హౌసింగ్ ఏఈ, సచివాలయ ఎమ్యూనిటీస్, తదితరులుపాల్గొన్నారు.

జర్నలిస్టుల శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : మీడియాసంస్థల యాజమాన్యాలపై, జర్నలిస్టులపై, ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మచిలీపట్నం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా విజయసాయిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తెలుగుదేశం నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ, 16 నెలలు జైలు జీవితం గడిపి అనంతరం పదవిని స్వీకరించిన నీతిమాలిన వ్యక్తి విజయసాయిరెడ్డి అని, తనపై వచ్చిన ఆరోపణలను తప్పని నిరూపణ చేసుకోలేక మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని తెంపరితనానికి నిదర్శనమని, వెంటనే అతని రాజ్యసభ సభ్యత్వం రద్దుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పంచ పర్వాల కాశి విశ్వనాథం, టిడిపి ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, బీసీ సెల్ నాయకుడు గడ్డం రాజు, ఏఐటీయూసీ కృష్ణాజిల్లా నాయకులు లింగం ఫిలిప్, తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ర్యాలీగా ఎస్పీ ఆఫీసుకు చేరుకొని కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావుకు వినతిపత్రం సమర్పించారు.

'ఫ్రైడే డ్రైడే పాటిద్దాం - డెంగీని నివారిద్దాం'

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : చిలకలపూడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వి.శ్రావ్య పర్యవేక్షణ లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఆషా మరియు ఆరోగ్య కార్యకర్తల ద్వారా దోమల నియంత్రణకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ గృహ దర్శనాల ద్వారా ఇళ్ళలో ఉన్న నిల్వ నీటిలోని లార్వాలను తొలగించుట, నీటి నిల్వలు ఉన్న ప్లాస్టిక్ బాటిళ్ల, టైర్లు, వృధాగా పారవేసిన ప్లాస్టిక్ బాటిల్లు, టైర్లు, వృధాగా పారవేసిన ప్లాస్టిక్ కుండీలు, ఇతర గృహ ఉపకరణాలను శుభ్రం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో ఎల్సిడిసి సర్వే ద్వారా అనుమానిత లక్షణాలున్న కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నిర్ధారణకు పంపితే అవసరమైన వారికి ఎండిటి మందులు ఇస్తారని అన్నారు. ఎవరైనా వారం రోజుల్లో గాని, ప్రస్తుతం గాని నీళ్ల విరోచనాలు అతిసారం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారి గురించి కావాల్సిన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను, జింక్ మాత్రలను అందించి వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని వైద్యాధికారి ఆదేశించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి పి.మురళి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కాల్వలలో నిలవనీరు లేకుండా మునిసిపాలిటీ వారి సహాయంతో పారుదల అయ్యేటట్లు చూడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. నాగమణి ఏఎన్ఎం, కే బాలాజీ, సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలపై ప్రచారం

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యాసంస్థలలోని విద్యార్థులతో "జీరో" అకౌంట్ ప్రాతిపదికన తమబ్యాంకులో కొత్త ఖాతాలు ఏర్పాటు కోసం యూనియన్ బ్యాంక్ అధికారులు విద్యాసంస్థలపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగానే శుక్రవారం కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం గుంటూరు వెంకట సత్యప్రసాద్ ను కలసి పెదపూడి యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్. పరమేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ జయశంకర్‌లు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన"మాతృ వందనం"కు ఈ ఖాతాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని పాఠశాలలోని విద్యార్థులు అందరితోబ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేయించాలని కోరారు. విద్యార్థుల తో పాటుతల్లిదండ్రుల్లో ఒకరితో జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేయించాలని వివరించారు.దానికోసం ఉభయుల ఆధార్ కార్డులు, ఫోటోలు అవసరమని ఈ విషయంలో పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శ్రీదేవి, మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన చార్యులు కే. ఏ. వి ఎస్.వి. ప్రసాద శాస్త్రి లతో ఈ విషయం పై సమావేశం నిర్వహించారు. మొవ్వ లోనివి.యస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ను కూడా త్వరలో కలిసి ఈ విషయాలు వివరిస్తామని ఆయన పేర్కొన్నారు. జీరో ప్రాతిపదికన ఖాతాలు తెరిచిన కాలేజీ విద్యార్థులకు భవిష్యత్తులో వడ్డీ రాయితీపై (నిబంధనలను అనుసరించి) ఎడ్యుకేషన్ లోను అందజేసే అవకాశాలు ఉంటాయని మేనేజర్ పరమేశ్వర రావు పేర్కొన్నారు. కూచిపూడి లో వీరితో పాటు శ్రీ బాలా త్రిపుర శ్రీ మరి గ్రంథాలయ అధికారి వైవి ఫణి కుమార్ పాల్గొన్నారు.

వర్షపు నీటిలో నానుతున్న అవనిగడ్డ

విశాలాంధ్ర-అవనిగడ్డ : 4 రోజులుగా ఎడతెడపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అవనిగడ్డ వర్షపు నీటిలోనే నానుతుంది. దీంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. రాజశేఖరపురం, మండలీపురం, లంకమ్మమాన్యం లోని రహదారులు అన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. గురువారం అర్ధరాత్రి నుండి అవనిగడ్డలో కురిసిన వర్షపాతం 14.06 మి.మీ.గా నమోదు అయ్యింది. కాలనీలలో మురుగు పోయే సౌకర్యం లేక వర్షపు నీరు ఎక్కడికక్కడే తిష్ఠ వేయడంతో విషపురుగులు ప్రధాన రహదారుల పైకి పట్టపగలే వచ్చి ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పంచాయితీ సిబ్బంది మురుగును తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికి పోయే మురుగు పోతూ ఉండగా, కురుస్తున్న వర్షాలకు అదే రీతిలో వర్షపు నీరు చేరుకుంటుంది. లోతట్టు ప్రాంతాలు అయిన బిసి కాలనీ, ఎస్.టి కాలనీ, 8,9 వార్డులతో పాటు పలు ప్రాంతాల్లోని రహదారులు అన్ని నీటమునిగాయి.

మందకృష్ణ మాదిగను కలసిన ఎమ్మెల్యే కుమార్ రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి చాట్ల రమేష్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కృష్ణ మాదిగ మద్దతు రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు అందించిన తీరును తెలియజేస్తూ కృష్ణ మాదిగను శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించినకుమార్ రాజాను కృష్ణ మాదిగ కూడా సత్కరించారు.

సచివాలయంలో చిత్రపటాలు ఏర్పాటు

విశాలాంధ్ర-పెదపారుపూడి : టిడిపి అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చిత్రపటాలను మండలం లోని భూషణగూళ్ళ గ్రామ సచివాలయంలో ఆ పార్టీ సీనియర్ నేత, జడ్పిటిసి మాజీ సభ్యులు పొట్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు చలసాని నవీన్ చౌదరి, దేవినేని శ్రీనివాసరావు, దొండపాటి పవన్‌ల చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోగం హరీష్, తలారి దుర్గాప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, కాకా రమేష్, గొరిపర్తి వెంకట కృష్ణ, కొండమీద శివ కృష్ణ లతో పాటు వీఆర్వో భగవంతురావు సచివాలయ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం ఇంటినే తగలబెట్టాడు

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఆస్తి వివాదాల నేపథ్యంలో... ఓ యువకుడు.. తన కుటుంబ సభ్యుల ఇంటిపై పెట్రోల్ పోసి దగ్ధం చేసిన సంఘటన ఉయ్యూరు మండలం ఆకునూరు దళితవాడలో శుక్రవారం జరిగింది. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో బొంతు సునీల్ తనకు పిన్ని వరుస అయ్యే ప్రమీల ఇంటిపై ఎదురులేని సమయంలో పెట్రోల్ పోసి పట్టపగలు నిప్పంటించి పారిపోయాడు. దీంతో పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. కట్టుబట్టలతో తల్లి, కూతురు బయటపడ్డారు. సమాచారం అందుకున్న ఉయ్యూరు ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఆస్తి తగాదాల నేపథ్యంలో కోర్టులో కేసు నడుస్తుండగా సునీల్ భయభ్రాంతులకు గురి చేసేందుకు తమను పలుమార్లు ఇబ్బందులకు గురి చేశారని బాధితురాలు బొంతు ప్రమీల వాపోయారు. సునీల్ తల్లి ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

కాల్వలోకి ఒరిగిన లారీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: గూగుల్ మ్యాప్ చూపించినట్లు లారీ వేల్పూరు రహదారి వైపు రాగ మలుపు తిరిగేందుకు ఖాళీ చాలక పంట కాలువ లోకి ఒరిగి పెద్ద ప్రమాదమే తప్పింది. శుక్రవారం మచిలీపట్నం -విజయవాడ జాతీయ రహదారి నుంచి చల్లపల్లి వెళ్ళాల్సిన పన్నెండు చక్రాల కోళ్ళ మేత లోడు లారీ గుగుల్ మ్యాప్ ప్రకారం వేల్పూరు ఐనంపూడి రహదారిలో రావటంతో వేల్పూరు పంట కాలువ వద్ద మలుపు తిరిగేందుకు ఖాళీ చాలక ఎడమవైపు చక్రాలు కాలువలోకి ఒరిగి పోయాయి. అటు వైపు ఎవ్వరూ రాక పోవటంతో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

శాకంబరిదేవి ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక వాసవి నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంభరీ దేవి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శ్రీ శాకాంభరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవస్థానంలో శ్రీ శాకాంబరి ఉత్సవాలు నిర్వహించినట్లు వేద పండితులు తెలియజేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రతి ఒక్కరూ తాము నివసిస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి పి.సువర్ణరాజు సూచించారు. మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చల్లపల్లి సచివాలయం-4 పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నీటినిల్వలు లేకుండా నీటివాడకం పాత్రలను శుభ్రపరచుకుని ఆరబెట్టుకోవాలని తెలిపారు. క్లోరినేషన్ చేసిన తాగునీరు, కాచిచల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటి ఫీవర్ సర్వేచేసి దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఎంపిహెచ్ఎస్ ఎన్.కమలాకరరావు, ఎంపిహెచ్ఎలు పి.రాజబాబు, ఎ.జసంతి, ఎంఎల్ హెచ్ పీలు ప్రవల్లిక, గౌతమి, సునీత, ఆశా కార్యకర్తలు రత్నకుమారి, రమ్యశ్రీ, లలితలు పాల్గొన్నారు. మురుగుగుంటల్లో ఎబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు.

కోసూరు కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని పద్దరాయుడు తోట ఇన్చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహించి రిలీవైనకోసూరు పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం. ఎస్. ఎస్. మూర్తిని గ్రామపంచాయతీ సర్పంచ్ బృందం సత్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉయ్యూరు డివిజన్ ఇన్చార్జి డి.ఎల్.పి. ఓ గానున్న గుడివాడ డి.ఎల్.పి.ఓ. జి. సంపత్ కుమారిమాట్లాడుతూ విధినిర్వహణనేదైవంగా భావిస్తూ అధికారులకు, పాలకమండలకు,గ్రామస్తులకు తలలో నాలుకలా వ్యవహరిస్తూ అభివృద్ధి పైన దృష్టి పెట్టే మూర్తి సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతా స్వప్న, ఎంపీటీసీ సభ్యులు మురారి సత్యనారాయణ లు మూర్తిని శాలువా, పూల దండలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన పి నాగ శ్రీనివాసరావు, కాజ-2 సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభినందన హౌసింగ్ ప్రాజెక్టుకు జరిమానా

విశాలాంధ్ర-పమిడిముక్కల: గురజాడ గ్రామంలో అభినందన హౌసింగ్ ప్రాజెక్టు వేసిన అనాధికార లే వౌటుకు లో ఎ 5-99 సె,,కు ల్యాండ్ కన్వర్షేషన్ కట్టలేదని ఉయ్యూరు ఆర్డిఓ డి.రాజు రూ.7,12,300లు పేనాల్టీ వేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు.శుక్రవారం జంపాన మాట్లాడుతూ సదరు గ్రామం లో వ్యవసాయ భూమి 18 ఎకరాల లో అభినందన హౌసింగ్ ప్రాజెక్టు అనధికార లే అవుట్ వేయగా దానిలో ఎ 5-99 సె,,లకు ల్యాండ్ కన్వర్షేషన్ చెల్లించలేదని జిల్లా కలెక్టర్ కు లోకాయుక్త 2021 లో ఫిర్యాదు చేయగా దీనిపై అభినందన సంస్థకు ఉయ్యూరు ఆర్డిఓ డి.రాజు రూ.7,12,300లు పెనాల్టీ వేసి, ఇది పదిహేను రోజుల లో చెల్లించక పోతే రెవిన్యూ రికవరి యాక్ట్ 1864 ప్రకారం వసూలు చేస్తామని సంస్థ ప్రతినిధి గాలి చాణక్య కు నోటీసు జారీ చేశారని జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు.

శాకంబరీ దేవిగా అమలేశ్వరి

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం దావోజీపాలెం లో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన విజయ అమలేశ్వరి దేవి ఆలయంలో మొదటిసారి శాకంబరీ దేవి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అంకెటం వారి ఆడపడుచుల చేత ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి సారే సమర్పించడం ఆనవాయితి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా మొదటిసారి కూరగాయలు పండ్లతో అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్రికరణ శుద్ధిగా పాలన అందిస్తాం : మండలి

విశాలాంధ్ర-మోపిదేవి : తమ ప్రభుత్వంలో ప్రజలకు త్రికరణశుద్ధిగా పరిపాలన అందిస్తామని ఎమ్మెల్యే మండల బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇన్చార్జి ఎంపీపీ నడకుదుటి జననీకుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో నాయకుల మాటలు విని తప్పులు చేసిన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు అవుతారని స్పష్టం చేశారు. జగనన్న కాలనీ మెరక పనుల పేరుతో భారీగా మట్టి తవ్వకాలు జరిగినా ఇంకా అనేక లే-ఔట్ల లెవలింగ్ పనులు ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో కాలనీల్లో పైప్ లైన్లు వేశాక విద్యుత్ లైన్లు వేసి అనేక కాలనీల్లో పైప్ లైన్ ధ్వంసమైందన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని, ప్రభుత్వ నిబంధనలు దారుణంగా ఉల్లంఘించి వ్యవహరించారన్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖను అక్రమాల పుట్టగా మార్చారని, అధికారుల నిర్లక్ష్యం లబ్ధిదారులకు జీవితకాల శాపంగా మారిందన్నారు. కొన్ని ఇళ్ళు కట్టకుండా బిల్లులు చేయడం, మెటీరియల్ గల్లంతు ఇలాంటి అనేక వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనుల్లో కూడా అనేక బాగోతాలు ఉన్నాయన్నారు. అక్రమాలను ప్రోత్సహించే నాయకుల మాటలు విని తప్పులు చేసిన అధికారులు శిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు. ఏ తప్పునూ విస్మరించి, ఏ ఒక్కరిని జాలిపడి వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎంతమంది ఉద్యోగాలు పోతాయో చెప్పలేమన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో రూల్ ఆఫ్ లా అమలు చేసి, చట్టబద్ధమైన పరిపాలన అందించి సామాన్యులకు న్యాయం చేయటమే లక్ష్యంగా తమ పరిపాలన ఉంటుందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాదును ఇంచార్జి ఎంపీపీ జననికుమారి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, ఇంచార్జి ఎంపీడీఓ రామలింగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, సర్పంచులు, ఎంపీటీసీలు స్వాగతం పలికారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

పరిశ్రమల్లో ప్రమాదాలు, భద్రతా లోపాలపై న్యాయవిచారణ చేయాలి

కలెక్టర్ సృజనకు దోనేపూడి శంకర్ వినతి

విశాలాంధ్ర-విజయవాడ: పరిశ్రమలలో వరుసగా జరుగుతున్న ప్రమాద ఘటనలు భద్రతా లోపాలపై నిజ నిర్ధారణ చేసి న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ జిల్లా కలెక్టర్ జి.సృజనను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జగ్గయ్యపేట మండలం జయంతి పురం సమీపంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మూఢవతు నాగులు మృతి చెందటం జరిగిందన్నారు. గత వారం జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామం అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ కంపెనీలో బ్రాయిలర్ పేలి ప్రమాదం జరిగి ఆవుల వెంకటేష్, బాణావతు స్వామినాయక్, పరిటాల అర్జునరావు, బొంత శివన్నారాయణ మృతి చెందగా మరి కొంతమంది క్షతగాత్రులై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో ఎన్‌టీపీఎస్ నందు జరిగిన ప్రమాదంలో ఇద్దరు క్షతగాత్రులై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రమాదంలో ముగ్గురు మరణించారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతుండటం చూస్తుంటే పరిశ్రమల శాఖ అధికారులు, యాజమాన్యం మొద్దు నిద్రపోతున్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో అధికార యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందినట్లు కొట్టొచ్చినట్లు కనపబడుతుందన్నారు. ప్రమాదం జరిగితే బాధితులను ఓదార్చి నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా కార్మికుల ప్రాణాలకు వెలకట్టి తంతు ముగించటం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగంపై, కంపెనీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవటం వల్ల కార్మికుల ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలలో వరుస ప్రమాదాలు భద్రతా వైఫల్యం, సేఫ్టీ మెథడ్స్ పాటించకపోవడం, పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ, పర్యావరణ శాఖ, భద్రత అధికారుల నిరంతర పర్యవేక్షణ లోపించడమే కారణాలు అవుతున్న నేపథ్యంలో, న్యాయ విచారణ జరిపించి తగుచర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాంకో సిమెంట్ ప్రమాదంలో మరణించిన మూఢవతు నాగులు కుటుంబానికి కంపెనీ యాజమాన్యం రూ.50 లక్షలు, ప్రభుత్వం రూ.50 లక్షలు నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం నైతిక బాధ్యత వహించి అయా ఫ్యాక్టరీలలో మృతి చెందిన కుటుంబాలకు 50 లక్షలు, క్షతగాత్రులకు 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర మాట్లాడుతూ గతంలో వైజాగ్ పాలిమర్ కెమికల్స్‌లో ప్రమాదం జరిగితే ఆనాటి ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని జ్యుడీషియల్ విచారణ జరిపి యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏఐటీయూసీ నాయకులు కొట్టు రమణారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు తదితరులు ఉన్నారు.

డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన గౌతమిషాలి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): లా అండ్ అర్డర్ డీసీపీగా గౌతమిషాలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సీపీ ఎస్వీ శేఖర బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాకు లా అండ్ అర్డర్ డీసీపీగా బదిలీ పై వచ్చారు. విశాఖపట్నం డీసీపీగా, అనకాపల్లి ఎస్పీగా పనిచేశారు. విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో లా అండ్ అర్డర్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు.

కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పటిష్టవంతమైన రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టి, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం లేకుండా నగరపాలక సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ కొత్తపేట 51 డివిజన్ రాజగిరి వారి వీధిలోని (డోర్ నెంబర్ 9- 27-15) గురువారం అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో కడవల అప్పారావు రెండు పోర్షన్ల ఇల్లు కొండ చర్యలు జారి పడటంతో ఇల్లు ధ్వంసమైందన్నారు. ఇంటిలోని వస్తువులు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వర రావు, సీపీఐ, సీపీఎం నాయకులు పర్యటించి పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కడవలి అప్పారావు కుటుంబాన్ని నగరపాలక సంస్థ, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పర్యటనలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు, సీపీఎం నగర నాయకులు కె.సూరిబాబు, స్థానిక సీపీఐ డివిజన్ పార్టీ కార్యదర్శి ఆకుల యేసు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని జిల్లా కలెక్టర్ జి సృజన అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చీమలపాడు పెద్ద తండా గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు పెడుతున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు బోధిస్తున్న అక్షర విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పౌష్టికాహార కేంద్రాలు కావని ఇక్కడ నుండే చిన్నారులకు క్రమశిక్షణ తో కూడిన అక్షరజ్ఞానం పెంపొందించాలని అందుకు తగినట్లుగా అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది రూపకల్పన చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులతో ముచ్చటించి వారిచే మంచి పదాలు పలికించారు. ఎమ్మెల్యే కొలిగిపూడి శ్రీనివాసరావుతో కలసి గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో కూరగాయ మొక్కలను నాటారు. డెంగీ నివారణలో భాగంగా సీజనల్ వ్యాధులు డెంగ్యూ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులుతో కలసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారావతు లక్ష్మీ డి ఎం డ్ హెచ్ ఓ సుహాసిని ఆర్డీవో మాధవి తాహసిల్దార్ రియాజ్ హుస్సేన్ ఎంపీడీవో శ్రీకృష్ణ పరమాత్మ డాక్టర్ శ్రీనివాసరావు టిడిపి నాయకులు అలవాల రమేష్ రెడ్డి గడ్డి కృష్ణారెడ్డి వాసం మునియ్యా భీమ నాయక్ పీకల నాయక్ తదితరులు పాల్గొన్నారు

బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో కలెక్టర్ డాక్టర్.జి. సృజన శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థినులతో కలిసి అన్నం రుచి చూసి బాలికలతో కాసేపు ముచ్చటించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో మార్పులతో పాటు పిల్లలకు నాణ్యత విద్య మంచి భవిష్యత్ అందించేందుకు ప్రణాళికలు తయారు సిద్ధం చేస్తామన్నారు. కట్టలేరు వాగు వరద ఉధృతి కారణంగా 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ప్రజలు 40 కిలో మీటర్ల దూరం తిరిగి ప్రయాణించాల్సి వస్తుందని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారానికి నివేదిక అందజేస్తామన్నారు. సీజనల వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వెనకబడిన తిరువూరు డివిజన్ లో ఎక్కువ సార్లు పర్యటించాల్సిన అవసరం ఉందన్నారు.

ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం

దుర్గమ్మ దర్శనం కోసం పోటెత్తిన భక్తులు ... వర్షాలతో ఘాట్ రోడ్డు మూసివేత

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాఢమాసంలో ఏటా నిర్వహించే శాకంబరీ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆషాఢ శుద్ధ త్రయోదశి నుంచి ఆషాఢ పౌర్ణమి వరకు మూడు రోజుల పాటు ఈ శాకంబరీ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ మూడు రోజుల దుర్గమ్మను కూరగాయలతో అలంకరించుకుని శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిస్తాన్నారు. ఈ ఉత్సవాలు ఈనెల 21వతేదీతో ముగుస్తాయి. అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఈ శాకంబరీ ఉత్సవాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు కూరగాయలను అమ్మవారికి విరాళంగా ఇస్తారు. కనకదుర్గమ్మ ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను, అమ్మవారిని పూర్తిగా కూరగాయలతో అలంకరించారు. శాకంబరీ రూపంలో దర్శనమిస్తున్న దుర్గమ్మని దర్శించుకోవడానికి భక్తుల భారీ సంఖ్యలో కొండ మీదకు చేరుకుంటున్నారు. ఇందకీలాద్రి ఎక్కడ చూసినా రకరకాల కూరగాయలతో కనిపిస్తూ విబిన్న అందాలతో ఆకట్టుకుంటుంది. అమ్మవారి సహా ఆలయ ప్రాంగణం అలంకారానికి మొత్తం 25 టన్నుల పండ్లు, కూరగాయలు ఉపయోగించారు. వర్షాల నేపథ్యంలో ఆలయ అధికారులు ఘాట్ రోడ్డు మూసివేశారు. భక్తులను మహామండం నుంచి మెట్ల మార్గం ద్వారా కొండ పైకి పంపిస్తున్నారు. రూ.500 టక్కెట్ కొనుగోలు చేసిన వారికి లిఫ్ట్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతిస్తున్నారు.

మురుగునీటిలో మండలపరిషత్తు కార్యాలయం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: : మారిన వాతావరణ పరిస్థితులు, తుఫాను నేపథ్యంలో ఎక్కడా పారిశుద్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి, వర్షపునీరు, మురుగునీరు నిల్వ చేరకుండా జాగ్రత్తలు తీసుకోండి" గత కొద్దిరోజులుగా ప్రభుత్వం, జిల్లా ఉన్నతస్థాయి యంత్రాంగం మండల, గ్రామస్థాయి అధికారులకు ఇస్తున్న ఆదేశాలివి. విస్సన్నపేటలో ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. పంచాయతీ అధికారులు, వైద్యారోగ్యశాఖ అధికారులను సమన్వయపరుస్తూ, ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా, వర్షపునీరు, మురుగునీటితో కలసి నిల్వ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన మండలపరిషత్తు, రెవిన్యూ కార్యాలయాలే నీటిలో నానుతున్నాయి.

ప్రమాదకరంగా ముళ్లపాడురోడ్డు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ముళ్ళపాడు-పెనుగంచిప్రోలు రోడ్డులో గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదకరంగా ఉంది. పగటి సమయంలోనే వాహనదార్లు ఆ గుంతలో పడుతున్నారు. దయచేసి ఇరుగ్రామాలనాయకులు, అధికారులు ముందస్తుగా సమస్య నిర్మూలన చేసి.. ప్రజల ఎటువంటి ఇబ్బందులు రానీయకుండా చేయాలని కోరుతున్నారు.

అప్రమత్తంగా ఉండండి : విద్యుత్ శాఖ ఏ ఈ కృష్ణారావు

విశాలాంధ్ర-కంచికచర్ల: మండల విద్యుత్ వినియోగదారులు కుండపోత వర్షాలు, గాలులు వీస్తున్నందున రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు, స్టార్టర్స్, తడిసి ఉంటాయి. సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయి.స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు, వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకండి. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యుత్ శాఖ ఏ ఈ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మీ ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని,వాటి తో వేలాడే ఇనుప తీగలను కానీ,కరెంట్ స్తంభాలను కానీ,ఇనుప స్తంభాలను కానీ,లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండి. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు కానీ వాహనాలలో వెళ్ళేటప్పుడు కానీ జాగ్రత్త,రోడ్లపై,కాలువ గట్ల డొంకల లో పోల్స్ వైర్స్ తెగి ఉండవచ్చు ముట్టుకోవద్దని ఏఈ కృష్ణారావు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: వర్షాకాలాన్ని మరియు కురుస్తున్న వర్షలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కంచికచర్ల మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు (పిఆర్ అండ్ ఆర్ డి) బి. శ్రీనివాసరావు తెలియ జేశారు.ఆయన కంచికచర్ల, గొట్టు ముక్కల,గండేపల్లి,కీసర గ్రామాలలో పర్యటించి,గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవా లని అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండిలలోని నీటిని రెండు రోజుల కొకసారి మార్చాలని,ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉండకూడదని,కొబ్బరి బొండాలు,ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ళు పరిసరాల్లో వుంచకుండా చూసుకోవాల ని సూచించారు.కాలువలలో నీరు పారె విధంగా చూడాలని కాలువలకు అడ్డం గా రాళ్ళు,జాలీలు వంటివి అడ్డంగా పెడితే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందు తాయి అని కనుక మనం మన చుట్టూ ప్రక్కల శుభ్రపరుచుకొవలని సూచించారు.పంచాయితీ వారు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎక్కడా చెత్త ఉంచరాదు ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించా లని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పైన స్థానికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది,ఎ ఎన్ ఎం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేసిన నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యంను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం విజయవాడలోని వివంత హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

లోకో పైలట్‌ల శిక్షణలో భద్రతా మార్గదర్శకాలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేసే వారిలో లోకో పైలట్‌ల బాధ్యత ప్రధానమైనది అటువంటి వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించటంలో వెనుకాడే పరిస్థితి లేదని రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు. శుక్రవారం సత్యనారాయణపురంలో ఉన్న ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ (ఈటిటిసి)లో ఎయిర్ కండిషన్డ్ హాస్టల్ రూమ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ ఎంతో ప్రధానమైనది ఇక్కడ నుండే ఎంతోమందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుంది వారికి అధునాతనమైన సౌకర్యాలు కలిస్తున్నామన్నారు. మొత్తం 54 హాస్టల్ గదులలో ఎయిర్ కండిషనింగ్‌ను ప్రవేశపెట్టడం అభినందనీయమైన్నారు. ముఖ్యంగా లోకో పైలెట్‌ల శిక్షణ పొందిన వారి ఇంటెన్సివ్ ట్రెనింగ్ సెషన్‌లలో వారి సౌకర్యాన్ని, శ్రేయస్సును అందిచటమే తమ లక్ష్యం అన్నారు. ఎండవేడిమి వేడి మధ్య ఈ అప్‌గ్రేడ్ కీలకమైన అవసరాన్ని మాత్రమే కాకుండా సిబ్బందికి శిక్షణా అనుభవాన్ని మెరుగుపరచడంలో తాము నిబద్ధతను కొనసాగిస్తామన్నారు.సిగ్నలింగ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ప్రమాదాల గురించి శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించే అవకాశాన్ని ఉపయోగించుకున్నారు,సిగ్నల్స్ భద్రతా నియమాలను అత్యంత శ్రద్ధతో పాటించడం కీలక పాత్రను ఘోషించాలన్నారు. సురక్షితమైన సమర్థవంతమైన రైలు కార్యకలాపాలను నిర్ధారించడంలో లోకో పైలట్‌ల బాధ్యత అన్నారు.క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరంతో ఆటు భద్రతా మార్గదర్శకాలపై నిశిత దృష్టిని పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో సిబ్బందికి కొత్త రైల్వే క్వార్టర్ల నిర్మాణం వంటి సిబ్బంది సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డిఈఈ (ఆపరేషన్స్) బి. శ్రీనివాసులు, సీనియర్ డిఈఈ(నిర్వహణ) టి.సురేష్ బాబు,ఈటిటిసీ ప్రిన్సిపాల్ ఎ.సీతారాం,ఎడిఎంఈ (పవర్) కె. హనుమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు నివారించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలులో అలసత్వం వహిస్తుందని, దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని తక్షణం ఇచ్చిన హామీలను అమలు చేసి దాడులను నివారించాలని లేకుంటే ఉద్యమిస్తామని జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో బహుజన అసెంబ్లీ -రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు అని కేంద్రంలో నిఘా వర్గాలు తనకు చేప్పాయని ఉప ముఖ్యమంత్రి గతంలో అన్నారని ఇప్పుడు అధికారంలో ఉన్నారు కనుక వారి ఆచూకీ కోసం ఈ 40రోజులలో రివ్యూ మీటింగ్ ఏమైనా పెట్టరా అని ప్రశ్నించారు.మిస్ అయిన అమ్మాయిలు తిరిగి వారి తల్లితండ్రులకు అప్పగించే వరకు మా పోరాటం జరుగుతూనే ఉంటుందన్నారు.గిరిజన మహిళలు మీద దాడులు జరుగుతుంటే దళిత హెూం మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు చెప్పాలి అని డిమాండ్ చేశారు.అధికారంలోకి రాక ముందు నా దళితుల అని చెప్పిన దళిత హెూం మంత్రి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కడపలో దళితునిపై కాగే నూని మీద పోస్తే ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. కూటమి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 1200 దాడులు జరిగాయి అన్నారు. కూటమి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే చొక్కా పట్టుకుని అడిగే అధికారం ప్రజాసామ్యం ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో బ్లీచింగ్ పౌడర్ చల్లటానికి కూడా డబ్బులు లేవు అని చెప్పిన ప్రభుత్వం హామీలు ఎందుకు ఇచ్చారన్నారు. సంపదను సృష్టించే పరిశ్రమలు తీసుకు వస్తానని చెప్పారు ఎంత సృష్టించారన్నారు. కాపులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలి లేకుంటే కాపు సోదరులను కలుపుకుని పోరాటం చేస్తాము అన్నారు. అవసరం అయితే ప్రతిపక్షం పార్టీని కూడా కలుపుకుంటాము అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా ఎస్సీ, ఎస్టీలను ఎందుకు చెయ్యలేదు, ఎస్సీ ఎస్టీల నిధులు పక్కదారి పడితే చూస్తు ఉండేది లేదన్నారు. మాచవరం తప్పిపోయిన విద్యార్థిని కాశ్మీర్లో పట్టుకున్న ఉప ముఖ్యమంత్రి గతంలో తప్పిపోయారు అని చెప్పిన 20వేల మహిళలను కూడా ఒక్క కాల్ చేసి పట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వర్కింగ్ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్,పార్టీ కన్వీనర్ పరసా సురేష్ కుమార్, చింతా వేంకటేశ్వర్లు, వై.కొండలరావు ,తదితరులు పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా, వాణిజ్య వివాదాల ట్రయల్ మరియు డిస్పోజల్ కొరకు స్పెషల్ జడ్జి యొక్క కోర్టు సమక్షములో
COS నెం. 17 ఆఫ్ 2024
పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ..... వాది
మరియు
మెస్సర్స్ అమరావతి కన్‌స్ట్రక్షన్స్ మరియు ఇతరులు .... ప్రతివాది(లు)
సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908లోని రూల్ 2(2), ఉత్తర్వు XXXVII క్రింద ఒక సంక్షిప్త దావాలో సమన్లు
దిగువ వారికి
1. మెస్సర్స్ అమరావతి కన్‌స్ట్రక్షన్స్, నమోదిత కార్యాలయం: డి.నెం. 9-46, 2వ అంతస్తు, పుష్పరాగ ఎస్టేట్స్, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్- 520007 ప్రతినిధిగా మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ హరీష్‌చంద్ర ప్రసాద్ .... ప్రతివాది నెం.1
2. డా॥ ముల్లపూడి హరీష్‌చంద్ర ప్రసాద్ తండ్రి లేట్ శ్రీ వెంకటరాయుడు, వయస్సు: 55 సం॥లు, వృత్తి: మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ అమరావతి కన్‌స్ట్రక్షన్స్, నివాసం: ఫ్లాట్ నెం.103, 1వ అంతస్తు, నర్రా ట్రెండ్‌సెట్ రెసిడెన్సీ, బ్లాక్-బి, నర్రావారి వీధి, పటమట లంక, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్- 520010 ..... ప్రతివాది నెం.2
పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు రూ.12,81,60,00/- (రూపాయలు పన్నెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల అరవై వేలు మాత్రమే) మరియు వడ్డీ కొరకు సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908లోని ఉత్తర్వు XXXVII క్రింద మీ పై దావాను దాఖలు చేసినారు. కావున ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 10 రోజులలోగా మీరు హాజరు కావల్సిందిగా మీకు సమన్లు జారీ చేయడమైనది. లేనిచో సదరు పది రోజుల కాలవ్యవధి గడువు తర్వాత వ్యయాల కొరకు (సుమారు) రూ.12,81,60,00/- (రూపాయలు పన్నెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల అరవై వేలు మాత్రమే) మించకుండా మరియు వ్యయాల కొరకు రూ.22,85,526/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే) మరియు కోర్టు ఉత్తర్వు ప్రకారం సదరు వడ్డీ ఏదైనా ఉంటే దానితో కలుపుకొని మొత్తం కొరకు డిక్రీ పొందుటకు వాదిగా మీరు హక్కు కలిగి ఉంటారు. మీరు హాజరగుటకు కారణమును తెలుపుతూ దావా పై ప్రతివాదన చేయుటకు అనుమతి కొరకు కోర్టుకి రావల్సిందిగా మీకు హక్కు కల్పిస్తూ విచారణ సమయాన తీర్పు కొరకు సమన్లు మీకు జారీ చేయబడును. అఫిడవిట్ ద్వారా కోర్టును మీరు సంతృప్తిపరిచినచో ప్రతివాదన చేయుటకు అనుమతిని పొందవచ్చును లేనిచో మెరిట్స్ పై దావాకు ప్రతివాదన చేయుటకు అవకాశం ఉండును లేదా ఈ కారణముచే మీరు ప్రతివాదించుటకు అనుమతించబడుతారు.
(కోర్టు ఉత్తర్వు ప్రకారం)
సం/- టి.విజయకుమార్ రెడ్డి, అడ్వకేట్
మెస్సర్స్ ఫాక్స్ మండల్ & అసోసియేట్స్ ఎల్ఎల్‌పి
3వ అంతస్తు, ఫ్లాట్ నెం.1264, రోడ్ నెం.36 జూబ్లీ హిల్స్, హైదరాబాద్- 500033
మొబైల్: 8008447849

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి తరుపున విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)కి రైతు సంఘాల రాష్ట్రస్థాయి నేతలు పూర్తి వివరాలతో వినతిపత్రం అందజేశారు. జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలోని ఏపీని కలిసి కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ 2020-21 రైతుల ఉద్యమం సందర్భంగా కేంద్రం నూతనంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల మీద 50శాతం అదనంగా కలిపి రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైనటువంటి ఎరువులు, రైతుల ఉద్యమం పోరాటంలో చనిపోయిన 736 మంది రైతులకు జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, రైతు ఉద్యమ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులన్నీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని, తదితర డిమాండ్లను వివరించారు. నేటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవటం బాధాకరం అన్నారు. దీనిపై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్పందిస్తూ రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన ప్రధాన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు ఎం.యలమందారావు, సింహాద్రి ఝాన్సీ, మరీదు ప్రసాదబాబు, పీవీ ఆంజనేయులు, కాసాని గణేష్ బాబు,చల్లపల్లి విజయ, దడాల సుబ్బా రావు, కోగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్గాను దర్శించుకున్న గవర్నర్ సతీమణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ప్రకాశం బారేజీ సమీపంలోని హజరత్ సయ్యద్ ఆలీ హుస్సేన్ షా ఖాదరీ దర్గాను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీమణి అబ్దుల్ సమీరా ఖాసీం దర్గాను సందర్శించారు. వారికి దర్గా ముత్తవల్లి సయ్యద్ ఖాజా మోహిద్దీన్ స్వాగతం పలికారు. దర్గాలో సమీరా ఖాసీం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పూలచాదర్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సందనీ, సయ్యద్ ఆరీఫ్ పాషా, సయ్యద్ ఖాదర్ పాషా, అంజాద్ పాషా, మజీద్ ఇమామ్ ఆరీఫ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

LOST OF LINK DOCUMENTS
I, KAVADI HEMALATHA, W/o. Kavadi Venkata Krishna Murthy, R/o. # 42-2/1-70, Devinagar, First Line, DWR-143, Vijayawada, NTR Dist. I lost my Original Link Document No. 6339/1981 SRO - Vijayawada, for taking xerox copies, I lost the Link Documents which was in the name of Bontu Madhusudhana Reddy has been lost I searched for it but it was not traced. Hence I request to concerned authorities to kindly enquire into the matter.
Contact 96664 75765

20, 21 తేదీల్లో 'అపూర్వ' బిల్డింగ్ మెటీరియల్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, ఆంధ్రప్రదేశ్ శాఖ వారి ఆధ్వర్యంలో విజయవాడ లబ్బీపేట, యస్.యస్. కన్వెన్షన్లో ఆర్కిటెక్ట్స్ సమావేశంతో పాటు మెగా బిల్డింగ్ మెటీరియల్స్ ఎక్స్పో "అపూర్వ" ను జులై 20 మరియు 21తేదిలలో నిర్వహిస్తున్నామని ఐఐఏ ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ ఇ. విజయభాస్కర్ విలేకర్ల సమావేశంలో చెప్పారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ నిర్మాణాలలో మరియు ఇంటీరియర్స్లో ఇన్నోవేటివ్ ఉత్పత్తులు విస్తృత శ్రేణిలో ప్రదర్శించబడే ఈ "అపూర్వ" ఎక్స్పో ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రివర్యులు పి. నారాయణ ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఎ. కమీషనర్ కాటమనేని భాస్కర్ ఐఏయస్, విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ %ఁ% ఆర్కిటెక్చర్ శాఖ డైరెక్టర్ ప్రొ?. డా? రమేష్ శ్రీకొండ, ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర మెహత, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శ్రీమతి విద్యుల్లత, ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ జూనియర్ వైస్ ప్రెసిడెంట్ తుషార్ సొగాని పాల్గొంటారని తెలిపారుఐఐఏ వైస్ ఛైర్మన్ వి. వేణుగోపాల్ మాట్లాడుతూ రెండురోజులు పాటు జరిగే "అపూర్వ" ఎక్స్పోలో వివిధ సెమినార్స్ నిర్వహణ, ఆర్కిటెక్చర్ విద్యార్థులకు థీసిస్ అవార్డ్స్, విద్యార్థులు తయరుచేసిన వర్క్స్ ప్రదర్శన, భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసే ప్రముఖ ఆర్కిటెక్ట్స్ అండ్ ఇంజినీర్ల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ రెండు తెలుగు రాష్ట్రాలలోని ఆర్కిటెక్ట్స్ మరియు విద్యార్థులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.సంయుక్త కార్యదర్శులు ప్రొఫెసర్ కె. సుబ్బరావు మరియు డా? డి. శ్రీనివాస్ లు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే ఈ "అపూర్వ" మెగా ఎక్స్పోకి నగర ప్రజలకు ప్రవేశం ఉచితమన్నారు. ఆర్కిటెక్ట్స్, ఇంజినీర్స్, బిల్డర్స్, ఇంటీరియర్ డిజైనర్స్ ఈ ఎక్స్పోను సందర్శించి ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్ లో సంభవిస్తున్న నూతన ఓరువడులను ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సద్వినియోగ పరుచుకోవలసిందిగా కోరారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ కె. విజయ ఆనంద్ కుమార్ ఇతర కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

మెగా సరోవర్ ప్రాజెక్టు బ్రోచర్ ఆవిష్కరణ

-మార్కెటింగ్ మేనేజర్ వెంకట్రావు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ గొల్లపూడి లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రాజెక్టు మార్కెటింగ్ మేనేజర్ వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఒక హొటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రాజెక్ట్ బ్రోచర్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అమరావతి అభివృద్ధిలో భాగస్వామి అవుతాయని మెగా సరోవర్ ప్రాజెక్టు మార్కెటింగ్ మేనేజర్ వెంకట్రావు అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం మరింత ఊపు అందుకుందన్నారు. అమరావతి రాజదాని రైతుల త్యాగం చిరస్మరణీయమన్నారు. అమరావతి నగరం ఒక విజనరీ సిటీ అని, 2030 నాటికి అమరావతి ఐకాన్ సిటీగా అవుతుందన్నారు.అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సి ఆర్ డి ఏ మెగా వెంచర్ పరిధిలో మొదలు పెట్టామని, నగరంలోని గొల్లపూడి లాంటి ప్రైమ్ ఏరియాలో,ఈ వెంచర్ అందుబాటులో ఉంటుందన్నారు.సెక్రటేరియట్, విమానాశ్రయం కి కేవలం 30నిముషాల్లో వెళ్లొచ్చన్నారు. రీమేక్స్ అనే అంతర్జాతీయ కంపెనీ అనుబధంగా ఈ మెగా ప్రాజెక్టు ఉందన్నారు. రీమేక్స్ జూబ్లీ ప్రాపర్టీ పాట్నర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ 11 దేశాల్లో ఈరిమేక్ కంపెనీ ఉందన్నారు. ఎన్ ఆర్ ఐ లోకల్ ప్రజాల అవసరాలను, అవకాశాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు రుపోయిందించామన్నారు. అమరావతిలో మంచి రియల్ ఎస్టేట్ అవకాశాలు వొచ్చాయన్నారు. ఇతర ప్రాంతాల వారు కూడా అమరావతి వైపు చూస్తున్నారు.గతంలో 6వేలు గజం నుండి నేడు 40 వేలకు వెళ్ళిందన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో అమరావతి ఒక ఉన్నత స్థాయి కి వెళ్తుందన్నారు.

జాతీయ బీసీ చైతన్య సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా మీగడ రాము

విశాలాంధ్ర-గుడివాడ : జాతీయ బిసి చైతన్య సమితి (సామాజిక ప్రజాస్వామ్యం) ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులుగా మీగడ రామును నిమించినట్లు సమితి జాతీయ అధ్యక్షులు బత్తం రమణయ్య (బి.సి. రమణ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బి.సీ.లను చైతన్యపరిచేందుకు రాము కృషీ చేయాలన్నారు. రాము మాట్లాడుతూ జాతీయ బిసి చైతన్య సమితి బలోపేతానికీ నిరంతరం పాటు పడుతాన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైతన్య సమితి జాతీయ కార్యదర్శి కోలా ఏడుకొండలు, మహిళా కార్యదర్శి వెంకటకుమారి, బీసీ నాయకులు టి.అమర్నాథ్, వెంకట్రావు, జి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయిల్ ఫామ్ రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో 10 గంటలకు వ్యవసాయ రైతులకు మోగా ఆయిల్ ఫామ్ రైతు శిక్షణ ఇస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి ఎన్ రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రైతులు, గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మరియు ఆయిల్‌కు సంబంధించిన కంపెనీ సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొని శిక్షణ తరగతులు ఇస్తారన్నారు. ఈ విషయం రైతులు గమనించి ఆయిల్ ఫామ్ తోటలు ఎవరు అయితే పెంచాలని అనుకున్నారో ఆ రైతు సోదరులు తప్పక హాజరై తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

దివికేగిన ధిక్కార స్వరం అడిగోపుల

విశాలాంధ్ర-అవనిగడ్డ : కవిత్వం ద్వారా తన ధిక్కార స్వరం వినిపిస్తూ సమాజాన్ని చైతన్యం పరచిన ప్రజాకవి అడిగోపుల వెంకటరత్నం అని ప్రముఖ రచయిత్రి సింహాద్రి పద్మ అన్నారు. ఆయన శాశ్వత నిద్రలోనికి వెళ్ళారు అంటే తాను నమ్మలేకపోతున్నానంటూ 20 కవిత సంపుటాలను వెలువరిచిన మహాకవిగా ఆమె శుక్రవారం పేర్కొన్నారు. నాగార్జున విశ్వ విద్యాలయంలో సివిల్ ఇంజనీర్‌గా పనిచేసి పదవి విరమణ చేసి మరణించే వరకు కవిత్వాన్ని రచిస్తూనే ఉన్నారని గుర్తుచేస్తూ నిలువెత్తు సూతకం ఆయన చివరి కవిత సంపుటి అని గుర్తుచేశారు. ఆయనతో రాష్ట్రంలోని పల్లె, పట్టణాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొనటం జరిగిందని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'స్పందన'లో అన్నదానం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల దేవాలయమే స్పందన మానసిక కేంద్రమని గుంటూరు జిల్లాకు చెందిన లెక్చరర్ ఒదేల పద్మావతి అన్నారు.గన్నవరం మండలం దావాజిగూడెం లో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రం లో శుక్రవారం పద్మావతిజన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ స్పందన బాలల మధ్యలో పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరూ ఉన్న దాంట్లో ఈ సమాజానికి సహాయం చెయ్యాలని అప్పుడే జీవితానికి సార్థకతని,స్పందన లో దివ్యాంగ బాలలకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం చాలా గొప్ప సేవని పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ ఎంతో మానవత్వంతో పాటు గా విశాలమైన హృదయం కలిగిన పద్మావతి స్పందన బాలల మధ్యలో పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు. మరిన్ని పుట్టిన రోజు లు జరుపుకోవాలని ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి దాతృత్వాన్ని చాటుకోవాలని రజిత వెంకట్ ఆకాంక్షించారు..అనంతరం పద్మావతి అచ్చిరెడ్డి దంపతులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. స్పందన బాలలకు స్వీట్లు పండ్లు పుస్తకాలు పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ కి చెందిన శ్రీనాథ్ ప్రింటింగ్ %ఁ% ప్యాకింగ్ డిజైనర్ మేదా నరేష్ స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

సిట్ విచారణ చేయించాలి : రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైసిపి ప్రభుత్వం హయాంలో విశాఖ పట్టణంలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాజీ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గిరిజన అధికారి శాంతిని లోబర్చుకుని దాదాపు 1000 కోట్ల రూపాయలకు పైగా భూ కుంభకోణం చేశారని దానిలో ఆ అధికారిని శారీరకంగా లోబర్చుకున్నారని దీనికి ప్రధాన కారణం రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆయన చేసిన దాని నుండి తప్పించుకోవడానికి ఇతరులపై నిందలు వేస్తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి దాని ద్వారా విచారణ చేయించి శాంతికి అతని భర్తకు న్యాయం చేయాలని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగని గురునాథం డిమాండ్ చేశారు.శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతిని మభ్య పెట్టి ఎంపీ విజయ సాయిరెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున దేవాదాయ భూములు అక్రమంగా అనేక సం.లు అక్రమ లీజ్ డాక్యుమెంట్లు రెడీ చేయించుకొని వాటిని అమ్ముకొని వెయ్యి కోట్లుకు పై గా కుంభ కోణం చేశారన్నారు.శాంతి నీ బయపెట్టి, లోబరుచుకొని ఎంపీ విజయ సాయిరెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఎంపీ విజయ సాయిరెడ్డి కి,జిపి సుభాష్ రెడ్డికి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి తండ్రి ఎవరో ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిపై అట్రాసిటీ చట్టం,అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. రాజ్యసభ సభ్యత్వం కూడా రద్దు చేయాలని రాజ్యసభ చైర్మన్,రాష్ట్ర పతి కి పిర్యాదు చేస్తామన్నారు.వైసిపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు.మాజీ న్యాయమూర్తి రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అక్రమ ఆస్తులకు బినామీలు ఉంటారు అక్రమ సంతానానికి బినామిలు సృష్టించిన ఘనత ఒక్క విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే చెల్లిందని అరోపించారు.అధికారంలో ఉన్నప్పుడు దౌర్జన్యాలు చేయటం అధికారం పోవటంతో శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు.అనాడు బయపెట్టి దళిత గిరిజన మహిళలను వేధించారు ఏమిటి ఈ దారుణాలు అని ప్రశ్నించారు.విజయసాయి రెడ్డి గిరిజన మహిళను మోసం చేసి వశపర్చుకున్నారన్నారు. అనాడు మమ్మలను కాపాడింది కమ్మ సామాజిక వర్గం అన్నారు. మదన్ మోహన్ కష్టాన్ని చూపించడానికి మీడియా ముందుకు వస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దుర్మార్గాం, విజయ సాయిరెడ్డి నువ్వు నీ కష్టాన్ని నీ ఇంట్లో పెట్టుకో... భర్త ఉండగా ఇలాంటి సంబంధం పెట్టుకుంటే దానిని రేప్ అంటారు మీకు చట్టాలు తెలిసి కూడా ఇలాంటి కార్యాలకు ఎందుకు పూనుకున్నారు అని ప్రశ్నించారు.నమ్ముకున్న భార్యను మోసం చేసావు వేరేకరి భార్యతో సంబంధం పెట్టుకున్నావు ఇది మంచి పద్ధతి కాదు అన్నారు. డీజీపీ హెూం మంత్రిని కలిసినా ఎఫ్ ఐ ఆర్ నమోదు చెయ్యలేదు వెంటనే నమోదు చేసి విజయసాయిరెడ్డిని అరెస్టు చేసి కోర్టు ద్వారా డీఎన్ఏ పరీక్షలు చేయించాలి అని డిమాండ్ చేశారు.ఒక గిరిజన మహిళలు లొంగదీసుకుని, ప్రలోభపెట్టి విశాఖలో దేవాదాయ భూములు దోసుకోవటం కోసం అమెను లోబరుసుకున్నారు.దళితులు ఉన్నత స్థాయిలో ఉంటే మీ కళ్ళు ఒప్పుకులోవు ఇలాంటి రొంపులో దింపుతారు. హాస్పిటల్లో పుట్టిన ఈ కలియుగ కర్ణుడున్ని ఉగ్రవాదిగా చేసి సమాజంలో వొదలకండి అని సూచించారు.శాంతి భర్త మదన్ మోహన్ మాట్లాడుతూ ఒక ఆదివాసి మహిళను చెరపట్టి మభ్యపెట్టి వసుపరుచుకొని ఒక పిల్లవాడికి తండ్రి కావటం తప్పు ఒప్పుకోకపోవడం అన్యాయం అన్నారు.తాను గత 2సం,, రాలుగా అమెరికాలో ఉన్నాను. శాంతి ఒక బాబు పుట్టిన తర్వాత నా బిడ్డే అని చెప్పి ఇప్పుడు ఐబీఎస్ చేయించుకున్నాను అని చెప్పింది. నేను గట్టిగా అడిగితే విజయసాయి రెడ్డికి బిడ్డలు లేరు అని నన్ను దగ్గరకు తీసుకున్నారు. ఇప్పుడు నువ్వు అంటే నాకిష్టం లేదు అని చెప్పింది అన్నారు. వైజాగ్ లో అపోలో హాస్పిటల్‌లో డెలివరి అయింది. నాకు మధ్యలో పోతిరెడ్డి సుభాష్ రెడ్డి అనే కొత్త పేరు వినపడింది అతనికి అడిగితే నాకు సంబంధం లేదు అని చెప్తున్నారు, పుట్టిన బాబుకి న్యాయం చెయ్యాలి పుట్టిన బాబుకి బర్త్ సర్టిఫికేట్ కూడా తీసుకోలేదు పుట్టిన బాబుకు తండ్రి ఎవరో తెలియదు అందువల్ల సుభాష్ రెడ్డి, విజయసాయి రెడ్డి పిలిచి డీఎన్ఏ పరీక్షలు చేయించాలి అని కోరారు. నాకు శాంతి చిన్న చిన్న గొడవలు ఉన్న మాట వాస్తవం కాకపోతే విడాకులు తీసుకునే అంత గొడవలు లేవు అన్నారు.సుభాష్ రెడ్డి అజ్ఞాతం లోకి వెళ్ళిపోయాడు శాంతి సుభాష్ రెడ్డి నా భర్త అంటుంది. పుట్టిన బిడ్డ కోసం కోర్టు ద్వారా డీఎన్ఏ పరీక్షలు చేయించుకోండి ఒకవేళ నా తప్పు ఉంది అంటే నేను అందరిని క్షమాపణ కొరతాను అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం బాగ్యరావు మాట్లాడుతూ విశాఖలో ఒక గిరిజన మహిళలు ప్రలోభ పెట్టీ,మభ్యపెట్టి విజయసాయిరెడ్డి 1000 కోట్లు సంపాదించారు ఇందులో శాంతికి కూడా కొంత ఇచ్చి ఉండవచ్చు అలాగే ఇద్దరూ కలసి బిడ్డను కన్నారు ఆ బిడ్డకు తండ్రి ఎవరో తెలియదు కనుకనే డిఎన్ఏ పరీక్షలు చేయించాలని కోరుతున్నామన్నారు. గిరిజన మహిళను లోబరిచుకున్న విజయసాయి రెడ్డి అరెస్టు చేసి, సిట్ వేసి న్యాయం చెయ్యమని చంద్రబాబును కొరతామన్నారు.

రక్షణ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రక్షణ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి ఎస్ సందిప్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో రక్షణ రంగంలో ఉపాధి అవకాశాలు అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ సందిప్ మాట్లాడుతూ త్రివిధ దళాల్లో పని చేసేందుకు వివిధ క్యాడర్లలో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఒకవైపు ఉపాధితో పాటుగా దేశానికి సేవ చేసే అవకాశాలను పొందవచ్చన్నారు. ఆ క్రమంలో ఇటీవల అగ్నివీర్‌తల్ (ఆర్మీ), అగ్నివీర్‌జల్ (నేవీ), అగ్నివీర్‌వాయు (ఎయిర్‌ఫోర్స్) విభాగాల పేరుతో ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధితో పాటుగా దేశానికి సేవచేసే అవకాశం ఈ త్రివిధ దళాల ద్వారా పొందవచ్చన్నారు. వాటిపై విద్యార్థుల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆ దిశగా విద్యార్థులు తమ అర్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ వెలగా జోషి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కేపీటీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సోనీ ఇండియా నుంచి బ్రావియా 3 టెలివిజన్ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హెూమ్ ఎంటర్‌టైన్‌మెంట్ టెక్నాలజీలో గణనీయమైన ముందడుగు వేస్తూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బ్రావియా 3 సిరీస్ టెలివిజన్‌లను విడుదల చేసినట్లు సోనీ ఇండియా ప్రకటించింది. వీక్షణ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన ఈ సిరీస్ అద్భుతమైన డిజైన్‌తో అత్యాధునిక ఫీచర్లను మిళితం చేయటంతో పాటుగా, అసమానమైన చిత్ర నాణ్యత, లీనమయ్యే ధ్వని, సహజమైన వినియోగదారు ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది. కొత్త బ్రావియా 3 టివి సిరీస్ 43, 50, 55, 65, 75, 85 అంగుళాల సైజులో అందుబాటులో ఉంది. ఈ మోడల్‌లు భారతదేశంలోని అన్ని సోనీ సెంటర్‌లు, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్‌లు, ఇ-కామర్స్ పోర్టల్‌లలో అందుబాటులో ఉంటాయి.

శాంసంగ్ నుంచి గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా, బడ్స్ 3 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3 ప్రో, గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్‌వాచ్‌లను ముందస్తు (ప్రీ) ఆర్డర్ చేసే వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌లను ప్రకటించింది. ప్రతి ఒక్కరికీ సమగ్రమైన వెల్‌నెస్ అనుభవాలను అందించడానికి రూపొందించబడిన వేరబల్ పరికరాల ద్వారా మరింత మందికి గెలాక్సీ ఏఐ శక్తిని గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా విస్తరింపజేస్తాయి. గెలాక్సీ వాచ్ 7ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్‌లు రూ. 8000 విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ. 8000 విలువైన అప్‌గ్రేడ్ బోనస్ పొందుతారు. అయితే గెలాక్సీ వాచ్ అల్ట్రా ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్‌లు రూ. 10 వేలు విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ. 10 వేలు విలువైన అప్‌గ్రేడ్ బోనస్‌ను పొందవచ్చు.

సైఫ్ జోన్ అధికారులతో కలిసి బి2బి సమావేశాలను నిర్వహించిన అసోచామ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్), షార్జా ప్రభుత్వం, యూఏఈ సహకారంతో, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య మద్దతుతో యూఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మీ వ్యాపారాన్ని విస్తరించడం శీర్షికన బి2బి సమావేశాలు విజయవంతంగా నిర్వహించింది. నోవాటెల్ వరుణ్‌లో ఈ నెల 17 నుండి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరిగాయి. యూఏఈలోని షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్ అందించే లాభదాయకమైన అవకాశాలను అన్వేషించాలనే ఆసక్తి కలిగిన, 70 కంటే ఎక్కువ కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొనటం ద్వారా అద్భుతమైన స్పందన లభించింది. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్, యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ రవి కుమార్ రెడ్డి కటారు ఈ కార్యక్రమం పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఆషాడం మాసం మొక్కులను తీర్చుకున్న భక్తులు

విశాలాంధ్ర-నందిగామ: దేశంలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, సకాలంలో వర్షాలు గుర్చి గ్రామాలు పాడిపంటలతో తులతూగా లని కాంక్షిస్తూ నందిగామ మండలం లింగాలపాడు గ్రామాల్లో వేంచేసిన శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవార్లకు మహిళలు ఆషాడసార సమర్పించారు,లింగాల పాడు,తక్కెళ్ళపాడు గ్రామాల మహిళలు మేల తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా లక్ష్మీ పేరంటాల అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఆషాడ సార సమర్పించి మొక్కుబడులు తీర్చు కున్నారు,నందిగామభగవాన్ సత్య సాయి సేవా సమితి మహిళా విభాగం, నందిగామ సాయి కృష్ణ కోలాట బృందం ఆషాడ సారె అమ్మవారికిసమర్పించారు, శుక్రవారం సాయి మందిరం నుండి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ మహిళలు పసుపు,కుంకుమ పండ్లు పువ్వులు గాజులు పట్టు వస్త్రాలతో నందిగామ పట్నంలో జగన్మాత నామ స్మరణ నడుమ ఊరేగింపుగా స్థానిక రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శుఖ శ్యామలాంబ అమ్మవారికి, శ్రీపురం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరం లో వాసవి మాతకు ఆషాడ సారె సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు బడులు తీర్చుకున్నారు.

చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : చట్టసభలలో ఓబీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలని, మహిళా రిజర్వేషన్ల చట్టంలో ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించే విధంగా కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరినట్లు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. శుక్రవారం వారి కార్యలయంలో పురందేశ్వరిని కలసి బిసీల సమస్యలను కేంద్రం వద్దకు తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరామన్నారు. ప్రధానంగా జాతీయస్థాయిలో జనగణనలో సమగ్ర కుల గణనను చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు.ఏ వర్గానికి లేని క్రీమీ లేయర్ నిబంధనను, ఓబీసీల రిజర్వేషన్ల అమలులో ఉన్న అడ్డంకును తొలగించాలని కోరామన్నారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో పాటు, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి,బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం అమె తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని,అంతే కాకుండా బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధి బృందాన్ని ప్రధాని మోడీతో కలిపి,చర్చలు జరిపించేలా త్వరలో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.అనంతరం పురందేశ్వరిని సత్కరించారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు మహంతి వాసుదేవరావు, వీరంకి గోకర్ణేశ్వరరావు,కొండగట్టు రాము, ఉద్యోగ సంఘ కార్యనిర్వాహక అధ్యక్షులు గుంటుపల్లి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

హైవే పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కొలికపూడి

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని రామచంద్రపురం గ్రామంలో నిలిచిపోయిన హైవే రోడ్డు నిర్మాణ పనులను త్వరగా గతిన చేపట్టాలని నేషనల్ హైవే అధికారులతో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం ఆయన రామచంద్రాపురంలో రోడ్డు నిర్మాణం చెయ్యకపోవడం వల్ల గోతులమయంగా మారి ప్రయాణికులు వాహనదారులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన నేషనల్ హైవే అధికారులతో రోడ్డు నిర్మాణం ఎందువల్ల ఆగిందని కారణాలను అడిగి తెలుసుకున్నారురోడ్డు నిర్మాణం చేయకుండా రామచంద్రపురం గ్రామానికి చెందిన పలువురు కోర్టులో వేశారని అందువల్లే రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయాయని అధికారులు ఎమ్మెల్యే కి అధికారులు వివరించారు దీంతో ఆయన కోర్టులో వేసిన వారితో సంప్రదింపులు జరిపి వారికి కూడా న్యాయం జరిగేలా చూసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా తగు చర్యలు తీసుకుంటానని గ్రామస్థు లకు ఆయన హామీ ఇచ్చారు అంతకుముందు ఎమ్మెల్యే కొలికిపూడి పోలిశెట్టిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ దిమ్మను ఆవిష్కరించి అక్కడ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 13 మందికి తమ సొంత నిధులతో సైకిళ్లను అందజేశారు అలానే కోడూరు గ్రామంలో వికలాంగునికి మూడు చక్రాల ట్రై స్కూటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టిబాబు మండల పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి వాసం మునియ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుపౌర్ణిమ సందర్భంగా ఉత్సవాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 21వ తేదీన ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక షిర్డీ సాయిబాబా సేవామందిరం నిర్వాహకులు తెలిపారు. ఆరోజు ఉదయం బాబాకు కాగడహారతి, చందనాభిషేకంతోపాటు, గం.8.15లకు పల్లకీసేవ, గం.9.30గంటల నుంచి గురుపూజోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మందిర ప్రాంగణంలో ఉదయం గం.11ల నుంచి అన్నసమారాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు వివరించారు.

బజాజ్ పల్సర్ 400 సీసీ బైక్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: ఆధునాతన టెక్నాలజీతో రూపొందించిన బజాజ్ ఆటో పల్సర్‌లో 400 సీసీ బైక్‌ను ఆంధ్ర లయోలా ఇనిస్టిట్యూట్ ఆఫ& ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ జోజి రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ ఏరియా సేల్స్ మేనేజర్ సదత్ బాషా మాట్లాడుతూ ఈ వాహనంలో 4-స్ట్రోక్ లిక్విడ్ కూల్డ్, ఫ్యూయల్ ఇంజక్షన్ సిస్టమ్, 40 హార్స్ పవర్, 35 ఎన్ఎం టార్క్ అందించగల 6-స్పీడ్ గేర్ బాక్స్ ఈ బైక్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కొత్త పల్సర్‌లో 3డీ డెకాల్, డిజిటల్ బ్లూ టూత్ కాల్, మానేజ్‌మెంట్, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, నోటిఫికేషన్స్ వంటి ఫీచర్స్ ఇవ్వటం జరిగిందన్నారు. దీని ఎక్స్ షూరం ధర రూ.1,84,998గా నిర్ణయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సిబ్బంది పాల్గొన్నారు.